# ఫ్రాన్స్ జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడితో ప్రధాన మంత్రి సమావేశం

జూలై 14, 2023

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 జూలై 14న పారిస్ లోని తన అధికారిక నివాసమైన హోటల్ డి లాస్సేలో ఫ్రెంచ్ జాతీయ అసెంబ్లీ అధ్యక్షురాలు, అసెంబ్లీ సీనియర్ నేత గౌరవనీయులు శ్రీమతి యాయెల్ బ్రౌన్-పివెట్ తో మధ్యాహ్న భోజనంలో సమావేశమయ్యారు.

ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం యొక్క భాగస్వామ్య విలువలను ఇద్దరు నాయకులు హైలైట్ చేశారు. రెండు పార్లమెంట్ల మధ్య సహకారాన్ని మరింత పెంపొందించే మార్గాలపై చర్చించారు.

భారతదేశం యొక్క విస్తృత ఎన్నికల ప్రక్రియ పట్ల ఫ్రెంచ్ పక్షం ప్రశంసలు వ్యక్తం చేసింది. వాణిజ్యం మరియు ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, సాంకేతికత మరియు సంస్కృతితో సహా వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించిన వివిధ స్తంభాలపై కూడా చర్చలు జరిగాయి. ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలపై కూడా వారు అభిప్రాయాలను పంచుకున్నారు.

**పారిస్**
**జూలై 14, 2023**